**తాతయ్య మాట - బంగారు బాట !**
**మామ్మ శిక్షణ - మానమర్యాద రక్షణ !**
**అమ్మమ్మ మమతలు చందనం పూతలు !**
****************************************************************

బాల బాలికలకు చదువులు, ట్యూషన్లు, పోటీ పరీక్షలతో తీరిక ఉండటం లేదు;
నాన్నా అమ్మలకు ఉద్యోగం, వ్యాపారం, గృహ నిర్వహణ మొ. వాటితో క్షణం తీరదు;
ఇక తీరికగా ఉండేదెవరయ్యా అంటే - తాతా మామ్మలు ( అంటే అమ్మమ్మలు కూడా ) !
తాతా మామ్మలు అంటే మా ఉద్దేశ్యంలో 60 ఏళ్ళ వయస్సుకు పైబడి, ఏదో ఒక పని చేసి
సంపాదించవలసిన అగత్యం లేకుండా, విశ్రాంత జీవితం ( Retired Life ) గడుపుతున్నవారు అని.

వారికి ఎక్కువగా ఉండేవి -
బుద్ధిబలం వయస్సు, జ్ఞానం, అనుభవం, సమన్వయం, తీరిక, ఓపిక ( సహనం ),
నిదానం, ఆలోచన, ప్రేమ, వాత్సల్యం ! వారి మాట వినే వారు ఉంటే, శాంతి కూడా ఎక్కువే !

వారికి తక్కువగా ఉండేవి -
దేహబలం, ఆర్ధికం, ఆరోగ్యం, ఆయుష్షు ! వారి మాట వినని వారు ఉంటే, శాంతి కూడా తక్కువే !

బాలబాలికలతో ఎక్కువ సమయం గడపగలిగేదీ, ఆటపాటలతో ఆనందింపజేసేదీ,
స్కూలులో ( సిలబస్ లో ) దొరకని నైతిక సాంస్కృతిక విలువలనూ, సంప్రదాయాలనూ
నేర్పగలిగేదీ తాతా-మామ్మలే గదా !

M.A., Ph.D. ( Maths ) చేసిన వారిని, L.K.G. to 5th Class Mathematics చెప్పటానికై
వినియోగించుకోవటం అనేది, వారి శక్తియుక్తులను, సమయాన్ని సద్వినియోగం చేసుకోలేక
పోవటమేగదా ! అలాగే, తాతా-మామ్మల శక్తియుక్తులు, సమయములను పిల్లల
సర్వతోముఖ అభివృద్ధికై వినియోగించుకునే వారేవివేకం గల తల్లిదండ్రులు.

కాబట్టి, పిల్లలలో సృజనాత్మకత, భావవ్యక్తీకరణ నైపుణ్యం ( Communication Skills )
పెరగాలన్నా, మంచి దేశ పౌరులుగా తయారవ్వాలన్నా, ఆనందమయ సార్ధక జీవనం
గడపగలగాలన్నా కూడా,

**<u>తల్లిదండ్రులు చేయవలసినదేమంటే -</u>**

౧. స్కూలు చదువుల మొత్తం భారం స్కూలువారో, Private ( Tution ) టీచర్సో, లేక
పేరెంట్సో వహించటం మంచిది.

**<u>౨. మీ పిల్లలను తాతా-మామ్మలతో రోజూ కొంతసేపు freeగా గడపనివ్వండి.</u>**
ఆ పెద్దలకు కావలసిన చిన్న చిన్న ఉపచారాలను, సేవలను చేసే అవకాశం పిల్లలకు ఇవ్వండి.

**<u>3. పెద్దల మాటలు వినటం, అలా నడచుకోవటం అనే ఒక్క సుగుణం అలవర్చండి.</u>**
మిగిలిన అన్ని సుగుణాలూ, సత్ఫలితాలూ అవే వచ్చేస్తాయి !

౪. మీ పిల్లలు - మఱ బొమ్మలుగా ( Firing Robots )గా కాక - మనసు, మానవత్వం గల
నందనవన పుష్ప, ఫల వృక్షాలుగా ఎదగటం చూస్తూ ఆనందించండి !